ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 26.12.24 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత యువశక్తి కారణంగానే ప్రపంచం ఈనాడు మన దేశం వైపు చూస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళల ఓట్ల సంఖ్య 65.78 శాతం ఎక్కువగా నమోదు అయిందని భారత ఎన్నికల సంఘం తెలిపింది.
3. వ్యవసాయం, ఉద్యాన వనాలలో సాంప్రదాయ వంగడాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైన ఉందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ దేవేష్ చతుర్వేది ఈ రోజు చెప్పారు.
4. పుదుచ్చేరిలోని కారైకల్ తదితర ప్రదేశాలలో ఈరోజు 20వ సునామీ స్మారక దినాన్ని నిర్వహించారు.

----------------------------

**EVE. PM - VEER BAL DIWAS**

భారత యువశక్తి కారణంగానే ప్రపంచం మన దేశం వైపు ఆశ, అంచనాలతో ఎదురు చూస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు జరిగిన వీర్ బాల్ దివస్ సందర్భంగా నరేంద్ర మోదీ, ప్రసంగించిన యువతకు సాధికారత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని

అన్నారు. స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ, క్రీడలు, తయారీ పరిశ్రమ, నైపుణ్యాభివృద్ధి లేదా ఎంటర్ ప్రిన్యూర్ షిప్ పథకాలు వంటి అన్ని విధానాలు యువతకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో ఉన్నాయని చెప్పారు. ఈనాడు స్టార్టప్‌ల నుండి సైన్స్ వరకు, క్రీడల నుండి వ్యవస్థాపకత వరకు, యువశక్తి కొత్త విప్లవాలను నడిపిస్తోందని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. చిన్న పిల్లలలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి పదివేల కంటే ఎక్కువ అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని కూడా నరేంద్ర మోదీ చెప్పారు.

**NSD**

---------------------------------

**ECI-REPORT**

2024 లోక్‌సభ ఎన్నికల్లో 64 కోట్ల 64 లక్షల ఓట్లు పోలయ్యాయని, పురుషుల కంటే మహిళల ఓట్ల సంఖ్య 65.78 శాతం ఎక్కువగా ఉందని భారత ఎన్నికల సంఘం తెలిపింది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కింలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 14 గణాంక నివేదికలను కూడా విడుదల చేసింది. ఈ సంవత్సరం నమోదైన థర్డ్ జెండర్ ఓటర్లలో 23.5 శాతం పెరుగుదల ఉందని పేర్కొంది. లింగమార్పిడి ఓటర్ల సంఖ్య 2019లో 14.64 శాతం ఉండగా 2024లో 27.09 శాతానికి పెరిగిందని, 2019 సార్వత్రిక ఎన్నికలలో 540 పోలింగ్ స్టేషన్లలో రీపోలింగ్ జరిగిందని కూడా ఎన్నికల సంఘం వివరించింది. ప్రపంచవ్యాప్తంగా విద్యావేత్తలు, పరిశోధకులు, ఎన్నికల పరిశీలకులతో సహా భాగస్వాములు అందరికి ఈ డేటా చాలా ముఖ్యమైనదని కూడా ఎన్నికల సంఘం పేర్కొంది.

**NSD**

------------------------------

**AGRICULTURE-SECRETARY**

వ్యవసాయం, ఉద్యానవనాలలో సాంప్రదాయ వంగడాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైన ఉందని వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ దేవేష్ చతుర్వేది ఈ రోజు నొక్కి చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన బహుళ భాగస్వాముల సమావేశంలో చతుర్వేది ప్రసంగిస్తూ, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్, జాతీయ ఆహార భద్రతా మిషన్, విత్తన అభివృద్ధి కార్యక్రమాలు వంటి వివిధ పథకాల ద్వారా సాంప్రదాయ వ్యవసాయం, ఉద్యానవనాలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని అన్నారు. సాంప్రదాయ రకాల్లో మంచి రుచి, వాసన, రంగు, నాణ్యత, పోషకాహార సమృద్ధి వంటి ప్రత్యేక లక్షణాలు ఉన్నాయని చతుర్వేది వివరించారు.

**NSD**

----------------------------------

**JPC-WAQF**

వక్ఫ్ సవరణ బిల్లు, 2024పై పార్లమెంటు జాయింట్ కమిటీ ఈ రోజు కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్ మైనారిటీ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శులు ,రెవెన్యూ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశంలో రిజిస్టర్డ్ అయిన ,రిజిస్టర్ కాని ఆస్తులు , ఈ రాష్ట్రాల్లోని వక్ఫ్ ఆస్తుల స్థితిగతులను కమిటీ అధ్యయనం చేసింది. ఈ సమావేశం అనంతరం కమిటీ ఛైర్‌పర్సన్ జగదాంబికా పాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఇతర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను

పిలిపించి ఈ ప్యానెల్ పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో పర్యటించనున్నట్లు తెలిపారు. కమిటీ కోల్‌కతా, పాట్నా, లక్నోతో సహా దాదాపు 20 ప్రదేశాలలో పర్యటనలను నిర్వహించిందని, జమ్మూ కాశ్మీర్‌ను కమిటీ సభ్యులు సందర్శించి భాగస్వాములతో చర్చలు జరపాలని భావిస్తున్నారని ఆయన చెప్పారు.

రికార్డుల డిజిటలైజేషన్, కఠినమైన ఆడిట్‌లు, పెరిగిన పారదర్శకత , చట్టవిరుద్ధంగా ఆక్రమించబడిన వక్ఫ్ ఆస్తులను తిరిగి పొందేందుకు చట్టపరమైన విధానాలతో సహా ముఖ్యమైన సంస్కరణలను తీసుకురావడం, దేశవ్యాప్తంగా వక్ఫ్ ఆస్తుల నిర్వహణ, నియంత్రణను సంస్కరించడం 2024 వక్ఫ్ సవరణ బిల్లు లక్ష్యంగా ఉందని కూడా వివరించారు.

**NSD**

-------------------------------

**CWC MEETING**

కర్ణాటక లోని బెళగావిలో ఈరోజు రేపు రెండు రోజులపాటు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగే ఈ సమావేశాలకు పార్టీ జాతీయ నాయకులతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, తదితరులు హాజరుకానున్నారు. సరిగ్గా వందేళ్ల క్రితం ఇదే రోజున మహాత్మా గాంధీ అధ్యక్షతన బెళగావిలో కాంగ్రెస్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భానికి వందేళ్లు పూర్తయిన సందర్భంగా సీడబ్ల్యూసీ సమావేశాలు

బెళగావిలో నిర్వహించాలని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశానికి 'నవ్ సత్యాగ్రహ్ బైఠక్' అని నామకరణం చేశారు.

**DESK**

-------------------------

**NEPAL-COOPERATIVE ORDINANCE**

నేపాల్‌లో సహకార సంస్థలపై ప్రభుత్వం తీసుకొచ్చిన సహకార సంస్థల నియంత్రణ, సభ్యుల పొదుపులను తిరిగి చెల్లించడం వంటి నియమాలు కలిగిన కొత్త ఆర్డినెన్స్ ను ఈరోజు దేశ అధ్యక్షుడికి పంపనున్నారు. సింగ్ దర్బార్‌లో మంత్రి మండలి తీసుకున్న నిర్ణయంలో, జాతీయ సహకార అభివృద్ధి బోర్డును రద్దు చేయాలని , సహకార సంస్థలను నియంత్రించడానికి ఒక ఆర్డినెన్స్‌ను ప్రవేశపెట్టాలని కోరుతూ దేశ అధ్యక్షుడికి సిఫార్సు చేయాలని నిర్ణయించారు. సహకార సంస్థలను దర్యాప్తు చేస్తున్న పార్లమెంటరీ కమిటీ సూచనలకు ప్రతిస్పందనగా ఈ ఆర్డినెన్స్ ను తీసుకువచ్చారు. సహకార సంస్థల్లో జమ చేసిన 5 లక్షల నేపాలీ రూపాయల వరకు పొదుపును తిరిగి ఇవ్వడానికి ఇది ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఈ ఆర్డినెన్స్ ద్వారా స్వతంత్రంగా స్వయం పాలనలో పని చేసే జాతీయ సహకార నియంత్రణ అథారిటీని కూడా ఏర్పాటు చేస్తారు. ఈ ఆర్డినెన్స్ నేపాల్ జాతీయ బ్యాంక్ నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తుంది.

**NSD**

----------------------------

**TSUNAMI MEMORIAL DAY**

పుదుచ్చేరిలోని కారైకల్ తదితర చోట్ల ఈరోజు 20వ సునామీ స్మారక దినోత్సవాన్ని నిర్వహించారు. బీచ్ రోడ్‌లోని గాంధీ విగ్రహం దగ్గర జరిగిన సంస్మరణ కార్యక్రమానికి లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాష్‌నాథన్, ముఖ్యమంత్రి ఎన్. రంగసామి నాయకత్వం వహించారు. సముద్రానికి పాలు, పువ్వులు అర్పించి, 2004లో వచ్చిన వినాశకరమైన సునామీలో ప్రాణాలు కోల్పోయిన వారి ఫోటోలకు పుష్ప మాలలు వేశారు. ఈ సునామి తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కేరళతో సహా అనేక రాష్ట్రాల్లో భారీ విధ్వంసం సృష్టించిన సంగతి తెలిసిందే... పుదుచ్చేరిలో, 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

**NSD**

-----------------------

**HC-BSF RETIREMENT AGE**

30 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన సిబ్బందికి మోడిఫైడ్ అష్యూర్డ్ కెరీర్ ప్రోగ్రెషన్ (MACP) పథకం కింద మూడవ ఆర్థిక అప్‌గ్రేడేషన్ ప్రయోజనాన్ని కల్పించాలని ఢిల్లీ హైకోర్టు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (BSF)ని ఆదేశించింది. తమ పెన్షన్‌ను నిర్ణయించడానికి MACP పథకం కింద మూడవ ఆర్థిక అప్‌గ్రేడేషన్ మంజూరు కోసం దాఖలు చేసిన విజ్ఞాపనను తిరస్కరించడాన్ని రిటైర్డ్ BSF సిబ్బంది సవాలు చేశారు. 60 సంవత్సరాల వయస్సు వచ్చే ముందు వారి కేడర్‌లో 30 సంవత్సరాల సర్వీస్ పూర్తయిన తర్వాత MACP పథకం ప్రయోజనాన్ని తమకు వర్తింప చేయాలని వారు కోరుతున్నారు. 2019లో వివిధ ర్యాంకులకు రెండు వేర్వేరు వయస్సుల పరిమితితో పదవీ విరమణ ఇవ్వడం

వివక్షత, రాజ్యాంగ విరుద్ధమని ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. అన్ని కేంద్ర సాయుధ పోలీసు దళాల (CAPFలు) సిబ్బందికి, ర్యాంకుతో సంబంధం లేకుండా, 4 నెలల్లోపు ఏకరీతి పదవీ విరమణ వయస్సును వర్తింప చేయాలని కోర్టు ఆదేశించింది.

**NSD**

------------------------

**NHRC TRIBALS**
కేరళలోని తిరువనంతపురం జిల్లా శివార్లలో స్థిరపడిన గిరిజనులలో ఆత్మహత్యలు పెరుగుతున్నట్లు వెలువడిన వార్తలను జాతీయ మానవ హక్కుల కమిషన్ స్వయంగా విచారణకు చేపట్టింది. 2024లోనే సుమారు 23 మరణాలు నమోదైనట్లు గుర్తించింది. ఈ అంశంపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరుతూ కేరళ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డీజీపీకి కమిషన్ నోటీసులు జారీ చేసింది. 2011 నుంచి 2022 మధ్య జిల్లాలోని పెరింగమ్మల పంచాయితీలో దాదాపు 138 ఆత్మహత్యలు జరిగాయని వార్తలను బట్టి తెలుస్తోంది. రెండు సంవత్సరాల నిశబ్దం తర్వాత జిల్లాలోని గిరిజన ఆవాసాలను ఆత్మహత్యలు వెంటాడుతున్నట్లు NHRC గుర్తించింది.

**NSD**

----------------------------

**CCPA- PENALTY**
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష 2022 -23 ఫలితాలకు సంబంధించి రెండు కోచింగ్ సంస్థలు తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసినందుకు ఆ సంస్థలకు

7 లక్షల రూపాయలు, మరొక సంస్థకు 1 లక్ష రూపాయల జరిమానాను కేంద్ర వినియోగదారుల రక్షణ అథారిటీ (CCPA) విధించింది.

**NSD**

-----------------------

**GAURAV EP-I**

**26.12.2024**

**ECI-REPORT**

The Election Commission (EC) today said that the 2024 Lok Sabha elections saw 64.64 crore votes being polled, and the number of female votes outshined male participation with 65.78 percent. The data was mentioned in a comprehensive set of 42 statistical reports released by the poll body. It also released 14 statistical reports for the assembly elections held in Andhra Pradesh, Arunachal Pradesh, Odisha, and Sikkim. The Lok Sabha 2024 report said that there was an increase of 23.5 percent in registered Third Gender Electors this year. The number of transgender voters increased from 14.64 percent in 2019 to 27.09 percent in 2024. It also said that the repoll happened in 40 polling stations, as compared to 540 in the 2019 General Elections. The Commission, in a statement, said that this suo motu initiative is to enhance public trust, which constitutes the underpinning of India’s electoral system. It also said that these reports will enable time-series analysis to track the long-term outlook and shifts in the electoral and political landscape. It added that these data sets will be of great importance for stakeholders, including academicians, researchers, and election watchers worldwide.

**<><><>SUMIT/1609 HRS**

**DIPENDRA EP-I**

**26.12.2024**

**CCPA- PENALTY**

The Central Consumer Protection Authority (CCPA) has imposed a penalty of 7 lakh rupees on two competitive coaching institutes and 1 lakh rupees on another institute for advertising misleading claims regarding the

results of the Union Public Service Commission Examination 2022 and 2023. The CCPA has also ordered the institutes to discontinue the misleading advertisements with immediate effect. In a statement, the Ministry of Consumer Affairs said that these actions are taken to protect and promote the rights of consumers and to ensure that no false or misleading advertisements are made for any goods or services.

**<><><>SUMIT/1532 HRS**

**GAURAV** **EP-I**

**26.12.2024**

**HC-BSF RETIREMENT AGE**

The Delhi High Court has ordered the Border Security Force (BSF) to process the benefit of the third financial upgradation under the Modified Assured Career Progression (MACP) Scheme for personnel who have completed 30 years of service. The plea filed by retired BSF personnel challenges the rejection of their representations for the grant of the third financial upgradation under the MACP Scheme for fixing their pension. They are seeking the extension of the benefit of the scheme upon the completion of 30 years of service in their cadre before attaining the age of 60 years. They have also sought a revision of their basic pay and pension. In 2019, the Delhi High Court had held that having two different ages of superannuation for different ranks is discriminatory and unconstitutional. The court had directed a uniform retirement age for all Central Armed Police Forces (CAPFs) personnel, regardless of rank, within 4 months.

**><><> TRIPTI/ IANS/1736 HRS**